క్లుప్తంగా

‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

సత్తుపల్లిరూరల్: రైతులతో శాస్త్రవేత్తలను మమేకం చేయడానికి ప్రభుత్వం రైతు ముంగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని చేపట్టిందని డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య అన్నారు. బుధవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యాన కొత్తూరు రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో డీన్ హేమంత్‌కుమార్, కృష్ణయ్య మాట్లాడారు. రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలన్నారు. అనంతరం పంటల సాగు పద్ధతిపై పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వై.శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.రాంప్రసాద్, ఆర్.రమేష్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శశిదీప్, నరేష్, ఆశాజ్యోతి, వాసంతి పాల్గొన్నారు.

తల్లాడ ఎస్సైగా వెంకటకృష్ణ

తల్లాడ: తల్లాడ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఎస్.వెంకటకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన తల్లాడకు రాగా.. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న బి.కొండల్‌రావు ఖమ్మం త్రీ టౌన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైకు పలువురు అభినందనలు తెలిపారు. కాగా, బదిలీపై వెళ్తున్న ఎస్సై కొండల్‌రావును కాంగ్రెస్ నాయకులు సుదాకర్, రఘుపతిరెడ్డి ఘనంగా సన్మానించారు.

కొణిజర్లలో హరిత యోగా



యోగా నేర్చుకుంటున్న సిబ్బంది

కొణిజర్ల: అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం కొణిజర్లలోని ఆయుర్వేద వైద్యశాలలో హరిత యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. యోగా శిక్షకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న నిర్వహిస్తున్న సందర్భంగా అప్పటి వరకు కొణిజర్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (ఆయుర్వేద వైద్యశాల)లో ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొనసాగుతున్న ఎన్‌సీసీ శిబిరం

వైరా: వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్స్ సీనియర్ సెకండరీ పాఠశాలలో ఈ నెల 21న ప్రారంభమైన ఎన్‌సీసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ శిబిరం ఉత్సాహంగా కొనసాగుతున్నది. కల్నల్ ఎస్కే భద్రా, కల్నల్ నవీన్ యాదవ్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ క్యాంపులో భాగంగా బుధవారం క్యాడెట్‌లకు యుద్ధ సమయంలో శత్రువుల నుంచి ఎలా కాపాడుకోవాలి, ఎలాంటి సంజ్ఞల ద్వారా శత్రువులను మట్టుపెట్టాలి వంటి అంశాలు గురించి వివరించారు. అనంతరం స్థానిక వైష్ణవి పాల ప్యాక్టరీని క్యాడెట్‌లు సందర్శించారు. స్వచ్ఛ భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా లిటిల్‌ఫ్లవర్స్ క్యాంపస్ నుండి వైరా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేష్, డైరక్టర్ కుర్రాసు మన్, థర్డ్ ఆఫీసర్ సీహెచ్ అపురూపాదేవి పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఎన్నిక

చింతకాని: మండల పరిధిలోని తెలంగాణ రైతు సంఘం పార్టీ కార్యాలయంలో బుధవారం మండల మహాసభ జరిగింది. సభలో మండల నూతన కమిటీని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షన ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మడిపల్లి కిరణ్‌బాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరో 17మంది సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మడిపల్లి గోపాల్‌రావు, జానికిరాములు, వెంకటనర్సయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కారేపల్లి: కారేపల్లి రజక బజార్‌కు చెందిన రఘురాం (నాని) ఇటీవల మృతి చెందటంతో.. బాధిత కుటుంబానికి కారేపల్లికి చెందిన మేదరి టోనీ అందించి రూ.5వేల నగదును ఆయన తల్లి రాణి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఐలయ్య, తాజుద్దీన్, రామారావు, రవి, నాగరాజు, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలకు నిప్పు..

భూసారానికి ముప్పు



అయ్యగారిపేట గ్రామంలోని పంటచేనులో వరికొయ్యలను తగలపెట్టిన దృశ్యం

- మంటలతో నశిస్తున్న సూక్ష్మజీవులు
- కలియదున్నితేనే నేలకు మేలు..
- అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్లు

ఖరీఫ్ సీజన్‌కు పంటలు సాగు చేసేందుకు రైతాంగం సన్నద్ధమౌతుంది. ఈ సీజన్ కోసం నేలను సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా పంట పొలాల్లో వరి దుబ్బులకు(కొయ్యలు) నిప్పు పెడుతుండటంతో ఎక్కడ చూసినా మాడిన మసికొయ్యలే కన్పిస్తున్నాయి. కాల్చేటప్పుడు వెలువడే పొగతో వాతావరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటోంది.

సత్తుపల్లిటౌన్: జిల్లాలో యాసంగి సీజన్‌లో 1.08 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. యాసంగి వరిపంట కొనుగోలు చివరి దశకు చేరాయి. పొలాల్లో మిగిలిన వరికొయ్యలను దున్నాలంటే సమయం పడుతుందని.. ఖర్చు అవుతుందని చాలా మంది తగలపెడుతున్నారు. ఒక్కసారి అగ్గి రాజేస్తే చాలు గంటలో కాలిపోతుందని రైతులు భావిస్తున్నారు. పొలాల్లోని పచ్చని చెట్లతో పాటు పంపుసెట్లు, కరెంట్ వైర్లు, నీటి సరఫరా పైపులు కాలిపోయి రూ.లక్షల్లో ఇతర రైతులు నష్టపోతున్నారు. ఇటీవల సత్తుపల్లి మండలం కిష్టాపురంలో ఓ మహిళా రైతు లక్ష్మి పొలంలో వరి కొయ్యలు తగలపెడుతూ ప్రమాదవశాత్తు ఆ మంటలు అంటుకొని మృతి చెందింది. అదే విధంగా కూసుమంచిలో వరి కొయ్యలకు అంటుకున్న మంటలు వ్యాపించి విలువైన కరెంట్ వైర్లు దగ్ధమయ్యాయి.

కలియదున్నాలి..



వరి కొయ్యలను కలియదున్నితే ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారౌతుంది. సేంద్రీయ ఎరువుగా మారుతుంది. మిత్రపురుగులను కాపాడుకునే వీలు ఉంటుంది. వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా గాలి, నేల కలుషితమౌతుంది. రైతులు ఎట్టి పరిస్థితుల్లో తగలపెట్టవద్దు.

– వై.శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి, సత్తుపల్లి

యంత్రాలతో కొయ్యటంతో..

వరిని కంబైండ్ హార్వెస్టర్‌తో కోత కోసినప్పుడు వెలువడిన అవశేషాలు ఏరటం కష్టంగా ఉండటం, యంత్రాలతో కోసినప్పుడు వరిని మొదలు భాగంలో కాకుండా 30 సెంటీమీటర్ల ఎత్తుతో కోస్తున్నాయి. దీంతో గడ్డి అక్కడే పడిపోతుంది. పశువుల మేత కోసం ఎండుగడ్డిని కట్టలు కట్టే ప్రక్రియ సరిగా సాగక 50శాతం పొలంలోనే ఉండిపోతుంది. ఈ మేరకు హెక్టారుకు ఐదు టన్నుల మేరా ఆ పొలంలో మిగిలిపోతుంది. ఈ తరుణంలో అధికశాతం రైతులు గడ్డిని, వరికొయ్యలను తగలబెడుతున్నారు.

తగలబెట్టడం వల్ల నష్టాలు..

ఒక టన్ను వరిగడ్డి కాల్చటం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రీయ కార్బన్ భూమి కోల్పోతుంది. 60 కిలోల కార్బన్‌మోనాక్సైడ్, 1,460 కిలోల కార్బన్‌డయాక్సైడ్, 190 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయూ కాలుష్యం అవుతుంది. మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు ఉత్పన్నమౌతాయి. నేలలో ఉండే ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు మరణిస్తాయి.

కలియదున్నితేనే..

వరిగడ్డిని త్వరగా 15 నుంచి 20 రోజుల్లో కుళ్లడానికి సింగిల్ సూపర్ ఫాస్పేట్ లేదా సూక్ష్మజీవుల నుంచి తయారు చేసిన డీ కంపోజర్ వంటి వాటిని ఉపయోగించి త్వరగా కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయి.

సేంద్రియ ఎరువులతో భూసారం

వేంసూరు: సేంద్రియ ఎరువులు భూమిని బంగారం లాగా చేస్తాయి. రైతులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు పొలాలను బాగుచేసే పనిలో పడ్డారు. కావున రైతులు తమ పొలాలను భూసారాన్ని పెంచుకునేందుకు పశువుల వ్యర్థాలు పొలాలకు తోలడంతో పాటు, పచ్చిరొట్ట ఎరువు వాడుతున్నారు. ఇలా భూసారాన్ని పెంచుకోవడంలో రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

చౌడు భూములు సారవంతంగా

సేంద్రియ ఎరువుల వినియోగం వలన భూమిలో ఉన్న చౌడు విరిగిపోతుంది. అధిక రసాయన ఎరువులను వాడడం వలన భూమిలో ఏర్పడిన చెడు ఫలితాలు అనుకూలంగా మారుతాయి. పశువుల వ్యర్థాలు నేరుగ భూమిలోకి చొచ్చుకుని పోవడం వలన భూసారం పెరుగుతుంది. గ్రామాల్లో భూమి లేని వారి నుంచి రైతులు పశువుల వ్యర్థాలను కొనుగోలు చేసి పొలాలకు తరలిస్తున్నారు.



పశువుల వ్యర్థాలను ఎత్తుతున్న కూలీలు

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



కారేపల్లి: పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తదితరులు



కల్లూరులో.. మార్కెట్ చైర్మన్ భాగం నీరజ

కారేపల్లి/కల్లూరు/పెనుబల్లి: అన్ని రైతు భరోసా కేంద్రాల్లో 50శాతం సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి సొసైటీ కార్యాలయంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా, రైతు సంక్షేమం విషయంలో రాజీ పడేది లేదన్నారు. పచ్చిరొట్ట వంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహించే దిశగానే రాయితీ కల్పించిందన్నారు. వైరాలో నిర్వహించిన ఉద్యోగ మేళాతో నిరుద్యోగుల కళ్లలో ఆనందం తనకు సంతృప్తినిచ్చిందన్నారు. అదే విధంగా కల్లూరు సొసైటీ కార్యాలయంలో, పెనుబల్లిలోని కారాయిగూడెం సొసైటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. పచ్చి రొట్ట విత్తనాలను రైతులంతా వినియోగించుకోవాలన్నారు. విత్తనాలను పంట పొలంలో వేసిన 45 రోజులకు భూమిని కలియ దున్నడంతో ఆ భూమి సారవంతంగా మారి పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పొలం పాస్‌బుక్, ఆదార్ జిరాక్స్‌లతో రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఎంపీడీఓ సురేందర్, ఏఓ బి అశోక్‌కుమార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, డేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, మర్సకట్ల రోషయ్య, మాజీ సర్పంచ్ మాలోతు కిషోర్, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షుడు సత్యం, సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు..



భూమిపూజ చేస్తున్న నాగప్రసాద్ దంపతులు

బోనకల్: మండలంలోని నారాయణపురం, పెద్ద బీరవల్లి గ్రామాల్లో సహకార సంఘాల భవన నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపన చేశారు. నారాయణపురం సొసైటీ భవన నిర్మాణానికి స్థలదాత గ్రామవాసి, సొసైటీ చైర్మన్ బత్తినేని నాగప్రసాద్ రూ.30లక్షల విలువచేసే స్థలాన్ని వితరణగా అందజేసి సొసైటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించారు. దీంతో భవన నిర్మాణానికి నాగప్రసాద్ దంపతులు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓలు మాదవరపు వెంకటేశ్వర్లు, మనమద్ది శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, ఉమామహేశ్వరావు, సొసైటీ చైర్మన్లు బోయినపల్లి వెంకటేశ్వర్లు, చావా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కరివేద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కల్లూరురూరల్: అనారోగ్యానికి గురై వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన చిన్నకోరుకొండి, ముచ్చవరం గ్రామాల్లో బాధితులకు కాంగ్రెస్ నాయకులు బుధవారం సీఎంఆర్‌ఎఫ్‌చెక్కులు పంపిణీ చేశారు. చిన్నకోరుకొండి గ్రామంలో కంభంపాటి వెంకటరమణకు రూ.45వేలు, మేకల పిచ్చయ్యకు రూ.40వేలు, బరిగల రాజేష్‌కు రూ.27వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టెలికాం డైరెక్టర్ యాస వెంకటేశ్వరరావు అందించారు. అదే విధంగా ముచ్చవరం గ్రామంలో ఇండ్ల నాగమణికి రూ.25వేల చెక్కు అందించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తహసీల్ ఎదుట ఆందోళన

సత్తుపల్లిరూరల్: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, మండల కమిటీ కార్యదర్శి జాజిరి జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి తహసీల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్‌లో సిబ్బందికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్యనారాయణరెడ్డి, జాజిరి శ్రీనివాస్, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు అందించాలి

వైరా: రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టి సబ్సిడీపై రైతులకు మేలైన విత్తనాలు అందించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. బుధవారం వైరాలోని సీపీఎం కార్యాలయంలో సుంకర సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం వైరా డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు చలపతిరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి వెలుగు ఆడపిల్లలే..

సత్తుపల్లిటౌన్: ఆడ పిల్లలే ఇంటికి వెలుగు అని బాలికలను చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా క్రీడల యువజన సర్వీస్‌ల అధికారి, స్పెషలాఫీసర్ తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో బుధవారం మాపాప మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లల తల్లిదండ్రులను సత్కరించి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో సీడీపీఓ మెహరున్నీసాబేగం, డీటీ శివ, హరిప్రసాద్, సూపర్‌వైజర్లు రమాదేవి, గంగాజలం, ఎంఎల్ హెచ్‌పీ అనిత పాల్గొన్నారు.

● **తల్లాడ:** మండలంలోని మంగాపురంలో వరపర్ల సాధన, భర్త సురేష్‌లను మండల ప్రత్యేకాధికారి శివకుమార్ సన్మానించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సత్యావతి, రత్నకుమారి, రోజా, అనుష, పరుశరాం, జయమ్మ పాల్గొన్నారు.

● **పెనుబల్లి:** మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన ఎస్‌కె హుస్సేన్, రమ్య దంపతులకు బేబీ జన్మనించడంతో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి సన్మానించి ప్రశంశాపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కల్పన పాల్గొన్నారు.

● **బోనకల్:** మండలంలోని బోనకల్‌లో భూక్యా ఉపేందర్, ప్రియాంక దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించగా.. తహసీల్దార్ రమాదేవి వారిని సన్మానించి స్వీట్లు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, సూపర్‌వైజర్లు రమాదేవి, సుజాత, వైద్యాధికారి స్రవంతి, ఆర్ఐ నవీన్ పాల్గొన్నారు.

● **చింతకాని:** మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన గొట్టా మాదవి – ప్రశాంత్ దంపతులను తహసీల్దార్ కూరపాటి అనంతరాజు శాలువాతో సన్మానించి, స్వీటు బాక్స్ అందించారు. కార్యక్రమంలో ఎంపీఓ పర్వీన్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ శివకుమారి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

● **ఎర్రుపాలెం:** మండలకేంద్రంలోని కొత్తూరి రాజేశ్వరశాస్త్రి–స్వాతి దంపతులను మండల ప్రత్యేకాధికారి విజయచంద్ర, ఎంపీఓ శ్రీలక్ష్మి సన్మానించి ప్రసంశాపత్రం అందించారు. సూపర్‌వైజర్లు సరిత, మధులత, పంచాయతీ సెక్రటరీ ఏలేశ్వరరావు పాల్గొన్నారు.



ముదిగొండ: చిన్నారుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న అధికారులు

ముదిగొండ: మండలపరిధిలోని గంధసిరిలో ఇద్దరు ఆడపిల్లలు జన్మించిన సందర్భంగా వారి తల్లిదండ్రులను జిల్లా ఫారెస్ట ఆఫీసర్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మిలు స్వీట్లు బాక్సులు అందించి సాలువలతో సన్మానించారు. పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ సునీత, ఎంపీఓ కిషోర్, ఏసీడీపీఓ శారధా శాంతి తదితరులు పాల్గొన్నారు.

నకిలీలతో.. జాగ్రత్త

- తనిఖీ చేస్తున్న అధికారులు
- రైతులకు అవగాహన కార్యక్రమాలు
- అప్రమత్తంగా ఉండాలని సూచనలు



విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న ఏఓ మయాన్ మంజుఖాన్, ఎస్సై రామారావు

వైరారూరల్: వానాకాలం పంటల సాగుకు సమయం ఆసన్నమైంది. ప్రతి వ్యవసాయ సీజన్‌లో దళారులు నకిలీ విత్తనాలు విక్రయించేందుకు సన్నద్ధం కావడం అనవాయితీగా వస్తుంది. తక్కువ ధరకు వస్తున్నాయని కొని మొసపోకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలనే కొనాలి. లేదంటే పంట తెగుల్లు ఆశించి దిగుబడులు కోల్పోవాల్సి వస్తుంది. కావున వ్యవసాయ అధికారుల సూచలను పాటించాలి. లేదంటే రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తుంది.

మండలంలో ఇలా..

మండలంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద సుమారు 25వేల ఎకరాలకు పైగా సాగుభూమి ఉంది. ఏటా వానాకాలం సీజన్‌లో సింహభాగం వరి సాగు చేస్తారు. దీనితో పాటు పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలను కూడా సాగు చేయడం అనవాయితీ. ఈ ఏడాది ముందస్తు రుతుపవనాల రాకతో రైతులు తమ పొలాలను దున్నే పనుల్లో నిమగ్నమయ్యారు. మరో నెలరోజుల్లో విత్తనాలు చల్లే అవకాశం ఉంది. ఈక్రమంలో కొందరు వ్యాపారులు తక్కువధరకు ఎక్కువ దిగుబడి ఇచ్చే విత్తనాలు ఉన్నాయంటూ రైతులను మభ్యపెడుతున్నారు.

పాటించాల్సిన జాగ్రత్తలు..

- కొత్త వ్యక్తులు, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు అమ్మేవారిని నమ్మొద్దు.
- ప్యాకెట్లలో అమ్మే విత్తనాలనే తీసుకోవాలి. తయారీ గడువు చూసుకోవాలి.
- రైతులు ప్రభుత్వ లైసెన్స్ పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి.

నకిలీ విత్తనాలు విక్రయించొద్దు..



బోనకల్: విత్తన దుకాణాలను పరిశీలిస్తున్న అధికారులు

వైరారూరల్/బోనకల్: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫెర్టిలైజర్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి మయాన్ మంజుఖాన్, ఎస్సై పుష్పాల రామారావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని తాటిపూడి గ్రామంలో ఫెర్టిలైజర్ దుకాణంలోని విత్తనాల ప్యాకెట్లు, స్టాక్ వివరాలను పరిశీలించారు. అదే విధంగా బోనకల్‌లోని విత్తణ దుకాణాలను ఏఓ పసునూరి వినయ్‌కుమార్, ఎస్సై పొదిలి వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయశాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు సమయంలో రశీదులో రైతు సంతకం ఉండాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి గోగుల హరికృష్ణ, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను కాపాడుకుందాం..



వైరా: మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జైపాల్, పక్కన యూటీఎఫ్ నాయకులు

వైరా/కొణిజర్ల/తల్లాడ/కల్లూరు/కల్లూరు రూరల్/ముదిగొండ/పెనుబల్లి: తల్లిదండ్రులంతా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కే.రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు యూనియన్ ఆధ్వర్యాన చేపట్టిన ప్రచార జాత బుధవారం వైరా, కొణిజర్ల, తల్లాడ, కల్లూరు, ముదిగొండ, పెనుబల్లి మండలాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా రంజాన్, నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నందున నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని, యూనిఫామ్, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్నామని తెలిపారు. కాగా, వైరాలో ప్రచార జాతకు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా, మండల బాధ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు డి.నాగేశ్వరరావు, పి.ఉపేందర్ రావు, జి.రామకృష్ణ, సుధాకర్, బి.రామకృష్ణ, చంద్రశేఖర్, డేవిడ్‌రాజు, కృష్ణారావు, ఆర్.నాగేశ్వరరావు, జి.ప్రగతికుమారి, డి.శ్రీనివాస్, విద్యాసాగర్, తాళ్లపల్లి కృష్ణ, ప్రగతికుమారి, లాల్ సయ్యద్, సూదా రామారావు, పరాంకుశం రామకృష్ణ స్వామి, అయినాల రామలింగేశ్వరరావు, రావూరి రవిప్రసాద్, సురేష్, నరసయ్య, ఎస్.కే.జహీర్, రాంబాబు, ఎస్.సుధాకర్‌రావు, రాయల నాగేశ్వరరావు, కొడిశాన విజయ్‌కుమార్, శ్రీనివాస్, రాంబాబు, శ్రీనివాసరావు, రవికుమార్, రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చలో వరంగల్‌ను జయప్రదం చేయండి



మధిర: మాట్లాడుతున్న సునీల్ మాదిగ

మధిర/ఎర్రుపాలెం: ఈ నెల 31న నిర్వహించే ‘చలో వరంగల్’ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ పలుపునిచ్చారు. బుధవారం మధిరలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా ఎర్రుపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్‌జిల్లా నాయకుడు కూరపాటి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు తీసుకుని విచ్చేయనున్న కృష్ణమాదిగకు ర్యాలీగా స్వాగతం పలకాలని, మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. నాయకులు బాబురావు, రమేష్, శ్యామ్, జాన్, ముత్యాలరావు, కనకపుడి శ్రీను మాదిగ, మేకల రాజా మాదిగ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజలకు అందాలి

మధిర: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎన్టీఆర్ జయంతి వేడుకలు

దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులు అర్పించారు. కేక్ కట్‌చేసి బాణసంచా కాల్చారు. వక్తలు మాట్లాడుతూ.. తెలుగు జాతి గర్వించదగిన వ్యక్తి, సినీ ప్రపంచంలో తిరుగులేని రారాజుగా వెలుగొందిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియడారు. అనంతరం అన్నదానంతో పాటు పండ్లు, బ్రెడ్లు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు



కల్లూరురూరల్: లింగాలలో..



ఏన్కూరులో..



బోనకల్‌లో..